## 'నక్సలైట్ సమస్య'పై న్యాయవాదుల కమిటీ రిపోర్టు

# చెత్తబుట్టకు చేరాల్సిన నివేదిక

తెలంగాణా జిల్లాలలో నక్సలైట్ల చర్యలవల్ల, వాటిని అదుపు చేయడానికి పోలీసులు ఉపయోగిస్తున్న పద్ధతుల వల్ల, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించమని రాష్ట్ర హైకోర్టు ఏప్రిల్‌నెలలో ఒక న్యాయవాదుల కమిటీని నియమించింది. నక్సలైట్ల వల్ల హింసకూ, నష్టానికీ గురయిన బాధితులు కొందరు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి సమర్పించిన అర్జీని ఆయన రిట్‌పిటిషన్‌గా స్వీకరించి (నెం. 6829/97) ఆ విచారణలో భాగంగా ఈ కమిటీని నియమించారు.

ఇరువైపులా జరుగుతున్న హింసవల్ల ప్రాణానికీ ఆస్తులకూ జరుగుతున్న నష్టం ఏ రూపాలలో వుంది, ఎంత వుంది? ప్రాణానికీ ఆస్తికీ ఇప్పుడున్న భద్రత సరిపోతుందా? సరిపోకపోతే మరింత భద్రత కల్పించడానికి ఎటువంటి చర్యలు తీసుకోవాలి? చట్ట వ్యవస్థ, దానిని అమలుచేసే యంత్రాంగాలు సమర్థంగా పనిచేస్తున్నాయా? ఏవైనా ఇబ్బందులు, అవరోధాలు వున్నాయా? వుంటే వాటిని ఏ విధంగా అధిగమించాలి? నక్సలైట్ల చేతనైనా, పోలీసుల చేతనైనా హింసకు గురయిన వారికోసం. పునరావాస చర్యలేవయినా వున్నాయా? అవి సరిపోతాయా? సరిపోకపోతే ఇంకా ఏమి చేయవచ్చు?

న్యాయవాదుల కమిటీ ఈ ప్రశ్నలకు జవాబులు అన్వేషించి నివేదిక ఇవ్వాలని హైకోర్టు కోరింది.

ఈ ప్రశ్నలతో ఆగిపోవలసిన అవసరమేమీ లేదు. హైకోర్టు ఇంకొన్ని ప్రశ్నలు కూడ అడిగి వుండవచ్చు. నక్సలైట్ల వల్ల పేద ప్రజలు పొందిన ప్రయోజనం ఏమిటి? నక్సలైట్ల అవసరం లేకుండా అదే ప్రయోజనం కల్గించడానికి ప్రభుత్వం ఏమి చేయగలదు? అని అడిగి వుండవచ్చు. నక్సలైట్ల వల్ల పేద ప్రజలకు జరిగిన మేలును నష్టపరచడానికి ప్రభుత్వం, పోలీసులు ఉపయోగిస్తున్న పద్ధతులేమిటి? అవి చట్ట సమ్మతమేనా? అని కూడ అడిగి వుండవచ్చును. ఇంకా చాలా అడిగి వుండవచ్చును.

కానీ హైకోర్టు తన విజ్ఞతతో (in its wisdom అని ఇంగ్లీష్‌లో అంటారు) ఈ ప్రశ్నలు అడిగింది. ఇవి సమగ్రమైన ప్రశ్నలు కాకపోయినా పూర్తిగా ఏకపక్షమైన ప్రశ్నలు కావు. న్యాయవాదుల కమిటీ వీటికి నిష్పాక్షికమైన జవాబులు వెతికే ప్రయత్నం చేసి ఉంటే కొంత మేలు ఏమయినా జరిగి ఉండేదేమో.

కానీ న్యాయవాదుల కమిటీ ఈ ప్రశ్నల కంటే ఏకపక్షమైన జవాబులతో జూన్ 25న తన నివేదిక సమర్పించింది. కమిటీ అధ్యక్షులు ప్రతాపరెడ్డి గారికీ కమిటీ సభ్యులు చాలామందికీ నక్సలైట్ రాజకీయాల పట్ల ఏనాడూ సదభిప్రాయం లేదన్నది తెలిసిన సంగతే. అది వారి ఇష్టానికి సంబంధించిన విషయం. అయితే హైకోర్టు న్యాయం చేయడం కోసం వాళ్లనొక కమిటీగా వేసినప్పుడు తమ ఇష్టాయిష్టాలను కొంతసేపు పక్కన పెట్టి వీలయినంత నిష్పాక్షికంగా వ్యవహరించాలని ఆశించడంలో తప్పేమీ లేదు.

ఏప్రిల్ 12 నుండి జూన్ 6 దాకా న్యాయవాదుల కమిటీ హైదరాబాద్ లోనూ తెలంగాణా లోని పలు పట్టణాలలోనూ సమావేశాలు నిర్వహించింది. అనేక సంఘాలలో పార్టీలను సంస్థలను తమ అభిప్రాయం తెలుపమని ఆహ్వానించింది. ఆమంతట తాము వచ్చిన ప్రజల వాంగ్మూలాలు నమోదు చేసింది.

మొదట హైదరాబాద్‌లో కమిటీ రెండు రోజుల పాటు నిర్వహించిన సమావేశంలో **82** మంది వాంగ్మూలాలు రికార్డు చేసింది. సిద్దిపేటలో **116**, వరంగల్‌లో **168**, కరీంనగర్‌లో **158**, జగిత్యాలలో **58**, ఆదిలాబాద్‌లో **59**, ఉట్నూరులో **15**, నల్గొండలో **71**, కొత్తగూడెంలో **61**, నాగర్‌కర్నూలులో **34** వాంగ్మూలాలు నమోదు చేసింది.

చాలా మంది ప్రజలు ఈ న్యాయవాదుల కమిటీ ముందుకు వచ్చినట్టే ఈ గణాంకాలను బట్టి అనిపిస్తుంది. అదినిజమే, కానీ వీరిలో దాదాపు **95** శాతం నక్సలైట్ల వల్ల నష్టపోయిన వారే. పోలీసుల వల్ల నష్టపోయిన వారు కూడ కమిటీ ముందుకు రావచ్చునని కమిటీ చైర్మన్ శ్రీ ప్రతాప రెడ్డి పదే పదే పత్రికాముఖంగా ప్రకటించినప్పటికీ అతికొద్ది మంది మాత్రమే వచ్చారు. వచ్చిన నక్సలైట్ బాధితులు కూడా ఎక్కువ భాగం పోలీసులు తీసుకు రాగా వచ్చిన వారేనని పత్రికలు రాసాయి. ఆ విషయం పైన మీ అభిప్రాయం ఏమిటని ప్రతాపరెడ్డి గారిని విలేకరులు అడిగితే, ఎవరు తీసుకు వచ్చారనేది ముఖ్యం కాదనీ వచ్చిన వారి వాంగ్మూలం ప్రస్తుత విచారణకు ఉపకరిస్తుందా లేదా అనేదే తమకు కావాలనీ ఆయన అన్నారు. బాగానే ఉంది. కానీ పోలీసులు వాళ్లను స్వంత ఖర్చు మీద తీసుకు రాలేదు. ప్రభుత్వం ఖర్చు మీద తీసుకొచ్చారు. ఒకవేళ వాళ్లు బస్సులో టిక్కెట్టు కొనుక్కొని వచ్చినా వారిని సమీకరించడానికి పోలీసులు చేసిన కృషి ప్రభుత్వ పరంగా జరిగిన కృషే. హైకోర్టు నియమించిన న్యాయవాదుల కమిటీ సముఖానికి సాక్షులను తరలించే బాధ్యత ప్రభుత్వం తన మీద వేసుకుంటే అభ్యంతరమేమీ లేదు. కానీ ప్రభుత్వం అందరిదీ అయితే కేవలం నక్సలైట్ బాధితులకే కాక పోలీసు బాధితులకు కూడ ఆ రకమైన సహాయం ఏర్పాటు చేయవలసి ఉండింది. వాళ్లను సమీకరించడానికి కూడా అదే విధంగా కృషి చేయవలసి ఉండింది. వాళ్లు కూడా పౌరులే కదా? ప్రభుత్వ సహాయానికి అర్హులే కదా? ప్రభుత్వం ఒక వర్గానికి మాత్రమే సహాయం అందించడం అభ్యంతరం కాదా? ప్రతాపరెడ్డి గారికీ వారి తోటి కమిటీ సభ్యులకూ ఎందుకో అట్లా అనిపించలేదు.

పోలీసుల చర్యల వల్ల నష్టానికి గురయిన వారు ఈ న్యాయవాదుల కమిటీ ఎదుటికి పెద్ద సంఖ్యలో రాకపోవడానికి గల ముఖ్య కారణం , ఈ కమిటీ సమావేశాలన్నీ పోలీసుల పహారా మధ్య జరగడం. మఫ్టీలో, డ్రెస్సులో, తుపాకులతో, తుపాకులు లేకుండా డజన్ల సంఖ్యలో ప్రతీ సమావేశ స్థలం దగ్గరా పోలీసులు ఉన్నారు.

విచారణ ఏకపక్షంగా సాగుతోందని న్యాయవాదుల కమిటీ గమనించక పోలేదు. దాని గురించి విలేకరులతో వారు మాట్లాడుతూ , 'పౌరహక్కుల సంఘానికి తాము తెలియజేసినప్పటికీ వారు పోలీసు బాధితులను తీసుకు రాలేదు' అన్నారు. అక్కడికి నక్సలైట్ బాధితులను తరలించడం ప్రభుత్వం వంతు, పోలీసు బాధితులను తరలించడం పౌరహక్కుల సంఘం వంతు అయినట్టు! ప్రభుత్వంతో పోటీపడగల మందీ మార్బలం పౌరహక్కుల సంఘానికి లేవు. ఒకవేళ పోటికీ దిగినా ప్రభుత్వం ప్రజల సొమ్ము వెచ్చించి వందమందిని తీసుకొచ్చిన కాడ పౌరహక్కుల సంఘం అయిదు మందిని కూడ తీసుకు రాలేదు. అయినా 1994లో ఒకసారి ఆ ప్రయత్నమూ చేసాం. అప్పుడు జాతీయ మానవ హక్కుల కమిషన్ ఇవే తెలంగాణా పట్టణాలలో ఇదే రకంగా పోలీసుల పహారాలో కూర్చుని 'అందరి కష్టాలూ వింటాం రండి!' అని ఆహ్వానించినప్పుడు పౌరహక్కుల సంఘం కొద్ది మంది ఎన్‌కౌంటర్ మృతుల కుటుంబాలను తీసుకుపోయే ప్రయత్నం చేసింది. అప్పుడు పోలీసులు పోగుచేసిన రౌడీలు కొందరు కమిషన్ సమక్షంలోనే కరీంనగర్‌లో, వరంగల్‌లో, నల్గొండలో పౌరహక్కుల సంఘం బాధ్యులపైన దాడి చేసి అల్లరి పెట్టారు.

'పౌరహక్కుల సంఘం సహకరించడం లేదు' అన్న ప్రతాపరెడ్డి గారి ఫిర్యాదుకు జవాబుగా పై విషయాలను వివరిస్తూ పౌరహక్కుల సంఘం కరీంనగర్‌లో, మంచిర్యాలలో, వరంగల్‌లో, మహబూబ్‌నగర్‌లో పత్రికా ప్రకటన ఇచ్చింది. ఇదే విషయాన్ని న్యాయవాదుల కమిటీ ఛైర్మన్ ప్రతాప రెడ్డికి ఒక లేఖ ద్వారా కూడా తెలియ జేసాము. పోలీసు ఎస్కార్ట్ లేకుండ తెలంగాణ గ్రామాలకు పోతే పోలీసు బాధితుల వాంగ్మూలాలు పుష్కలంగా సేకరించవచ్చునని చెప్పాము. ఏ గ్రామాలకు పోవాలో సూచించడం కోసం 1996 నవంబర్ 7వ తేదీ నుండి 1997 ఏప్రిల్ దాకా రాష్ట్రంలో జరిగిన ఎన్‌కౌంటర్ల జాబితా మొత్తం ఇచ్చాము. పోలీసు

## ఖైదీల హక్కులు: జైళ్లచట్టాలు-3

< 13

నోరు మెదపకుండా వుండాలి. లంచాలు ఇచ్చుకోవాలి.

ఈ పరిస్థితిని అధ్యయనం చేయటానికి 1980లోనే జస్టిస్ ఎ.యన్.ముల్లా ఆధ్వర్యంలో ఒక కమిటీని నియమించారు. కమిటీ 1983లో నివేదికను సమర్పించింది. ఆ తర్వాత 1995లో జాతీయ మానవహక్కుల కమీషన్ జైళ్ల పరిస్థితిని మెరుగుపరచటానికి ఒక నమూనా బిల్లును రూపొందించింది. ఈ రెండు ప్రతిపాదనలను ప్రభుత్వం పట్టించుకోలేదు. ఈ రెంటినీ పరిగణన లోనికి తీసుకొంటే జైళ్ల పరిస్థితు లను మెరుగుపర్చటానికి దిగువ పేర్కొన్న చర్యలను సత్వరమే చేపట్టాలి.

1. మనదేశంలోని జైళ్ల చట్టాన్ని బ్రిటిష్ ప్రభుత్వం 1894లో రూపొందించింది. ఈ చట్టం ఖైదీలను బెదిరించి, భయపెట్టి లొంగదీసుకోవాలన్న సూత్రంపై రూపొందించబడింది. జైళ్లలో నేరాలను నివారించే అంశానికే ఈ చట్టం ప్రాధాన్యతనిచ్చింది. 1919లో బ్రిటిష్ ప్రభుత్వం నియమించిన భారతీయ జైళ్ల కమిటీ ఖైదీలను సంస్కరించటానికి తోడ్పడే విధంగా జైళ్లను రూపొందించాలని చెప్పింది. ఈ లక్ష్యాన్ని నెరవేర్చటానికి జైళ్లను ఎలా సంస్కరించాలో కమిటీ సూచించింది. అయితే కమిటీ నివేదికను బ్రిటిష్ ప్రభుత్వం అమలు చేయలేదు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా జైళ్ల చట్టాన్ని మార్చటానికి ఏ ప్రభుత్వం కృషి చేయలేదు. ఇప్పటికైనా మారుతున్న పరిస్థితులకనుగుణంగా సంస్కరణ వాద దృక్పథం వెలుగులో కొత్త జైళ్ల చట్టాన్ని రూపొందించాలి. ఇటువంటి చట్టంలో ఖైదీల హక్కులకు ప్రాధాన్యత కల్పించాలి.

2. ఖైదీలకు తమ హక్కులను తెలియజేస్తే పరిస్థితి కొంత మెరుగుపడే అవకాశం వుంది. జైలు నిర్వహణకు సంబంధించి, ఖైదీలకు చెందవలసిన సౌకర్యాల గురించి వివరిస్తూ ప్రతి రాష్ట్రంలోనూ ఒక జైలు మాన్యువల్ వుంది. ఈ మాన్యువల్‌ను కూడా వలస పాలకుల కాలంలోనే రూపొందించారు. మన రాష్ట్రంలో కోస్తా, రాయలసీమ ప్రాంతాలకు బ్రిటిష్ కాలం నాటి రూల్స్ వర్తిస్తాయి. తెలంగాణకు నైజాం పాలకులు తయారు చేసిన మాన్యువల్ వర్తిస్తుంది. ఈ పాతకాలపు మాన్యువల్స్ కూడా తెలుగులోకి అనువాదం కాలేదు. అందుకని సాధారణ ఖైదీలకు తమ హక్కులను తెలుసుకొనే అవకాశం లేకుండా పోయింది. ఇంగ్లీషులో వున్న మాన్యువల్స్‌ను కూడా అధికారులు ఎవ్వరికీ అందుబాటులో వుంచరు. వీటిని కాలానుగుణంగా సవరించి, తెలుగులోకి అనువదించి అందుబాటులో వుండేటట్టు చూడాలి.

3. జైలు అధికారులకు ఇచ్చే శిక్షణలో మార్పు రావాలి. ఖైదీలతో సంస్కరణవాద దృక్పథంతో వ్యవహరించే సంప్రదాయాన్ని పెంపొందించాలి. అంటే జైలు అధికారులను ఎంపిక చేయడానికున్న ప్రమాణాలు మారాలి. వారికిచ్చే శిక్షణ కూడా సమూలంగా మారాలి.

4. జైళ్లను ఖైదీలకు కనీసమైన వసతులను కల్పించేవిధంగా పునర్నిర్మించాలి. మానవహక్కుల కమిషన్ ఎప్పుడూ నేరాలు చేసే నేరప్రవృత్తి కలవారిని మినహాయించి మిగతా ఖైదీలను సెంట్రల్ జైలు వంటి విపరీతమైన సెక్యూరిటీ నియమాలు కల జైళ్లలో (High Security Prison) వుంచకూడదని సూచించింది.

ఈ అంశాలను పరిగణన లోనికి తీసుకొని జైళ్లను సంస్కరించ టానికి ప్రయత్నించాలి. డబ్బు, పలుకుబడిగలవాళ్లు కేసులు వేస్తే కొంతమేరకు కోర్టులు ఎప్పటికప్పుడు జోక్యం చేసుకొని హక్కులను రక్షిస్తున్నాయి తప్ప సమగ్ర సంస్కరణలు ఇంతవరకు అమలులోకి రాలేదు. అందుకు గాను జైలు లోపల ఖైదీలు ఆందోళన చేస్తే సరిపోదు. జైలు బయట వున్న ప్రజాసీకం కూడా ఈ విషయాన్ని పట్టించుకోవాలి. బ్రిటన్ లాంటి దేశాల్లో కేవలం ప్రజాందోళన వల్లనే జైళ్లు సంస్కరించబడ్డాయి. మన దేశంలో కూడా జైళ్ల సంస్కరణకు కృషి జరగాలి.

(సమాప్తం)

కథనంతో పాటు పౌరహక్కుల సంఘం నిజనిర్ధారణ కమిటీలు సేకరించిన వాస్తవాలు కూడ ఇచ్చాము. ఈ గ్రామాలకు పోయి కేవలం ఎన్‌కౌంటర్ గురించే కాక ఇతర రూపాల పోలీసు నిర్బంధాన్ని గురించి కూడ వాకబు చేస్తే కావలసినంత సమాచారం దొరుకుతుందని చెప్పాము.

న్యాయవాదుల కమిటీ ఆ పని చేయకపోగా మేము ఇచ్చిన ఎన్‌కౌంటర్ల సమాచారాన్ని తమ అబద్ధపు వ్యాఖ్యానాలకు అనుకూలంగా వాడుకుంది. ఈ కమిటీ నివేదికతో పౌరహక్కుల సంఘానికి ఎన్ని అభిప్రాయ భేదాలున్నా వారి అభిప్రాయం వారిదని వూరుకోవచ్చు. కానీ అబద్ధాలు చేప్పేహక్కు, అబద్ధపు పద్ధతులు అనుసరించే హక్కు ఎవరికీ లేదు.

మేము ఇచ్చిన ఎన్‌కౌంటర్ల జాబితా **1996** నవంబర్ **7** తరువాత జరిగిన ఘటనలకు సంబంధించినది. ఆ తేదీని ఎంపిక చేసుకోవడానికి ఒక కారణం ఉండింది. ఆ కారణాన్ని ప్రతాప రెడ్డి గారికి వివరించడం కూడ జరిగింది. జాతీయ మానవ హక్కుల కమీషన్ ఆంధ్రప్రదేశ్‌లో ఎన్‌కౌంటర్ల పైన జరిపిన విచారణకు సంబంధించిన నివేదికను **1996** నవంబర్ **6**న ప్రకటించింది. ప్రతీ ఎన్‌కౌంటర్ పైనా క్రిమినల్ కేసు పెట్టాలనీ, స్థానిక పోలీసులు కాక వేరే ఏదయినా (సి.ఐ.డి లేక సి.బి.ఐ వంటి) నేర పరిశోధక సంస్థ చేత పరిశోధన జరిపించాలనీ, ఆ ఎన్‌కౌంటర్ ఘటన నిజంగానే ఆత్మరక్షణలో జరిగిందా లేదా అవేది కోర్టులో తేలాలనీ జాతీయ మావవహక్కుల కమిషన్ తన నివేదికలో పేర్కొనింది. ఈ నివేదికను ఆమోదించినట్లు మన రాష్ట్ర ప్రభుత్వం జాతీయ మానవ హక్కుల కమీషన్‌కు లిఖిత పూర్వకంగా తెలియజేసింది.

అయితే **1996** నవంబర్ **6** తరువాత జరిగిన ఏ ఒక్క ఎన్‌కౌంటర్ విషయంలోనూ జాతీయ మానవ హక్కుల కమీషన్ సూచనలను మన రాష్ట్ర ప్రభుత్వం పాటించలేదు. అందువల్ల ఆ తరువాత జరిగిన 'ఎన్‌కౌంటర్ల' జాబితాను మేము ఈ హైకోర్టు న్యాయవాదుల కమిటీకి ఇచ్చి, పై విషయాన్ని హైకోర్టు దృష్టికి తీసుకు రమ్మనడం జరిగింది.

పోలీసు అత్యాచారాల గురించి సమాచారం సేకరించాలంటే న్యాయవాదుల కమిటీ పోలీసు బందోబస్తు లేకుండ గ్రామాలకు పోవాలని మేము సూచించామని చెప్పాము. ఏ గ్రామాలకు పోవాలో చెప్పడం కోసం ఇటీవల జరిగిన 'ఎన్‌కౌంటర్' ఘటనల వివరాలు ఇవ్వడం ఉచితంగా ఉంటుందని భావించాము. అయితే ఈ సంవత్సరం జనవరి నుండి జరిగిన ఘటనల వివరాలు ఇచ్చే బదులు గత నవంబర్ 7ను విభజన రేఖగా తీసుకుంటే పైన వివరించిన ప్రయోజనం కూడా సమకూరుతుందని భావించి ఆ విధంగా ఇవ్వడం జరిగింది.

ఈ సమాచారాన్ని న్యాయవాదుల కమిటీ ఉద్దేశ్యపూర్వకంగానే ఒక తప్పుడు ప్రయోజనం కోసం ఉపయోగించుకుంది. పోలీసులు న్యాయవాదుల కమిటీకి గడచిన అనేక సంవత్సరాలలో నక్సలైట్లు చేసిన హత్యల వివరాలు ఇచ్చారు. ఈ సంఖ్యకూ **1996** నవంబర్ **7** తరువాత జరిగిన ఎన్‌కౌంటర్ల సంఖ్యకూ పోలికే లేదు. అయితే కాల వ్యవధి ఏమిటన్నది చెప్పకుండ ప్రతాప రెడ్డి గారు ఆ సంఖ్యనూ ఈ సంఖ్యనూ పక్కపక్కన పెట్టి ఎన్‌కౌంటర్ల సంఖ్య కంటే నక్సలైట్లు చేసిన హత్యల సంఖ్య ఎన్నో రెట్లు ఎక్కువ ఉందన్న అభిప్రాయం కలిగించారు. ఇది కోర్టును తప్పుదోవ పట్టించడం కోసం కావాలని చేసిన తప్పుడు పని. నక్సలైట్లు చేసిన హత్యలు ఎనకౌంటర్లకంటే ఎక్కువ ఉన్నాయా లేక తక్కువ వున్నాయా అనేది ఇక్కడ అప్రస్తుతం. నక్సలెట్లు పదివేల హత్యలు చేసినా పోలీసులు పదివేల హత్య కేసులు నమోదు చేయాలే తప్ప ఒక్క ఎన్‌కౌంటర్ కూడ చేయడానికి వీలు లేదనేది కూడ యిక్కడ అప్రస్తుతం. జరిగింది జరిగినట్లు కోర్టు దృష్టికి తీసుకు రావడం ఈ న్యాయవాదుల కమిటీ కర్తవ్యం. రెండు సంఖ్యలనూ పోల్చడానికి పౌరహక్కుల సంఘం ఇచ్చిన సమాచారం సరిపోనట్లయితే పూర్తి సమాచారం ఇమ్మని పౌరహక్కుల సంఘాన్ని అడగవచ్చు. లేదా ప్రతీ ఎన్‌కౌంటర్ గురించి ఒక ఎఫ్.ఐ.ఆర్ పోలీసు స్టేషన్‌లో నమోదు అయి ఉంటుంది కాబట్టి ఎన్ని ఎన్‌కౌంటర్‌లు జరిగాయో, ఎంత మంది చనిపోయారో చెప్పమని పోలీసులనే అడిగి ఉండవచ్చు. ఇదేదీ చేయకుండ భిన్నమైన కాలవ్యవధులకు చెందిన సమాచారాన్ని ఒక చోట చేర్చి పక్కపక్కన నిలబెట్టి కోర్టుకు తప్పుడు అభిప్రాయం కలిగించాలని చూడడం క్షంతవ్యం కాదు. ఉదాహరణకు నివేదికలోని ఈ క్రింది వాక్యాన్ని చదివితే ఎంత తప్పుడు అభిప్రాయం కలుగుతుందో అర్థం అవుతుంది.

''ఈ ప్రాంతంలో (అదిలాబాద్ జిల్లా) తీవ్ర వాదులు **103** మందిని చంపి ఉండగా, పౌరహక్కుల సంఘం స్టేట్‌మెంట్ ప్రకారం ఎన్‌కౌంటర్లలో పోలీసుల చేతిలో చనిపోయిన వారి సంఖ్య 7 అని దయ ఉంచి గమనించాలి.'' (నివేదిక, పేజీ **29**). పోలీసులిచ్చిన సమాచారం ఆరున్నర సంవత్సరాలకు సంబంధించినది కాగా, పౌరహక్కుల సంఘం ఇచ్చిన సమాచారం కేవలం అయిదు నెలలకు సంబంధించినది అని ప్రతాప రెడ్డి గారు కోర్టుకు వివరించరు. ఇది నిజాయితీ పరులు చేసే పనేనా?

### సలహాలు, సూచనలు:

న్యాయవాదుల కమిటీకి నకలైట్ బాధితులు అనేకులు తమ అర్జీలు

**HIGH COURT OF A.P., HYDERABAD**

**W.P.No. 6829 OF 1997**

**REPORT OF THE ADVOCATES' COMMITTEE**

**Submitted on 27-06-1997**

**by**

*K. Pratap Reddy, Nazeer Khan, C.V. Ramulu, Ms. Jyoti Kiran, A. Pratap Bhanj Deo, A. Gopal Reddy, Ms. Sumlini Reddy, Ms. Vijaya Lakshmi,. G.V.N.R. Bhanumathi*

ఇవ్వకోవడమే కాక, పోలీసు అధికారులు కూడా నక్సలైట్ల హింసాత్మక చర్యల గురించి సమగ్రమైన సమాచారం ఇచ్చారు. **1968** నుండి **1997** జూన్ దాకా నక్సలైట్లు **2046** మందిని చంపారనీ, దాదాపు **95** కోట్ల రూపాయల ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులు ధ్వంసం చేసారనీ, మొత్తం **12** వేల చిల్లర హింసాత్మక ఘటనలకు పాల్పడ్డారనీ పోలీసుల సమాచారం. వివిధ రాజకీయ పార్టీలు తమ కార్యకర్తలు నక్సలైట్లనుండి ఎదుర్కొంటున్న ఇబ్బందులనూ, దాడులనూ న్యాయవాదుల కమిటీకి వివరించాయి. అందరి కంటే ఆశ్చర్యకరంగా, ఒక పౌరహక్కుల సంఘం (పి.యు.సి.ఎల్) ప్రతినిధి అయిన ఎం.వి.రాంమూర్తి గారు 'ప్రజాస్వామ్య వ్యవస్థకు వెలుపల ఉన్న సంస్థలు తమకు పౌర, ప్రజాస్వామ్య హక్కులు ఉన్నాయనడం విడ్డూరంగా లేక వింతగా ఉంది' అని కమిటీ ముందు చెప్పారు. ఈ మహానుభావుడొక న్యాయవాది కూడ. ఈ 'వింత , లేక విడ్డూరం' రాజ్యాంగంలోనే ఉంది. రాజ్యాంగ పరిషత్‌లో (అదృష్టం కొద్దీ) ఎం.వి.రాంమూర్తి వంటి వారు లేరు. రాజ్యాంగం పౌర, ప్రజాస్వామ్య హక్కులను పౌరులందరికీ కల్పించింది. చట్టాలు అంతకంటే భిన్నంగా ఉండడానికి వీలు లేదని ఒక ప్రాథమిక హక్కైన ఆర్టికల్ **14** అంటుంది. ఈ రాజ్యాంగం పరిధిలో బ్రతికేవాళ్లకు మాత్రమే రాజ్యాంగం వర్తిస్తుందని రాజ్యాంగంలో ఎక్కడా అనలేదు. భారత రాజ్యాంగంలో వేరే ఏ లోపాలున్నా ఈ లోపం మాత్రం లేదు. రాంమూర్తి గారి ఆలోచనలలో ఈ లోపం ఉంది కాబట్టి వారు 'నక్సలైట్లు', ఇతర సాయుధ ముఠాలు పౌర ప్రజాస్వామ్య హక్కులు కోరడానికి వీలు లేదు అనీ, 'నక్సలైట్లను రాజ్యానికి శత్రువులుగా ప్రకటించాలి' అనీ, 'నక్సలైటు ఖైదీలను యుద్ధ ఖైదీలుగా చూడాలి' అనీ సలహా ఇచ్చారు.

రాజకీయ నాయకులనుండి, పోలీసుల నుండి, ఎం.వి.రాంమూర్తి వంటి పౌరహక్కుల నాయకుడి నుండి ఇటువంటి సలహాలూ సూచనలూ స్వీకరించిన న్యాయవాదుల కమిటీ తనవంతుగా ప్రభుత్వానికి అనేక సూచనలు ఇచ్చింది. వాటిలో ప్రత్యక్షంగా పౌరహక్కులకు సంబంధించిన వాటిని చూద్దాం. మిగిలిన వాటి గురించి దిగువ క్లుప్తంగా చెప్పుకుందాం.

టాడా వంటి చట్టాలను తిరిగి ప్రవేశపెట్టాలనీ, నక్సలైట్ ఖైదీల విచారణలో 'సమ్మరీ' ప్రొసీజర్ ప్రవేశపెట్టాలనీ, భారత శిక్షాస్మృతి (ఐ.పి.సి) లో, నేర విచారణ స్మృతి (సి.ఆర్.పి.సి)లో, భారత సాక్ష్యాధారాల చట్టం (ఎవిడెన్స్ చట్టం)లో అవసరమైన (అంటే ఏమిటో!) సవరణలు చెయ్యాలనీ ప్రతాప రెడ్డి కమిటీ సలహా. ఒక్క మాటలో చెప్పాలంటే, నక్సలైట్ ఖైదీలకు సహజ న్యాయ సూత్రాలు కానీ నిష్పాక్షికమైన నేర విచారణ కానీ వర్తించకూడదు. నేరం రుజువు అయ్యేంతవరకు నిర్దోషిగా భావించాలి అనే ప్రాథమికమైన న్యాయసూత్రం వర్తించకూడదు. నేరం సంపూర్ణంగా రుజువయిందా లేదా అనేది ముఖ్యం కాదు. నిర్దోషిని శిక్షించినా పర్వాలేదు. ఎక్కువ మందిని చకచకా శిక్షించి జైళ్లలో పెట్టాలి. అదీ ముఖ్యం.

ఇంత నిర్దాక్షిణ్యంగా ఎందుకుండాలంటే నక్సలైట్లు ఒక 'జాతీయ విపత్తు' కాబట్టి. తెలంగాణలోని మారుమూల ప్రాంతాలలో నివసించే పేద ప్రజలకు వాళ్లనుండి ప్రమాదం ఉంది; అంతే కాని దేశ సమగ్రతకు, ప్రజాస్వామ్యానికీ రాజ్యాంగానికీ వారి వల్ల ముప్పు ఉంది కాబట్టి.

ఇవి అదుపుతప్పిన వ్యాఖ్యలని గుర్తించడానికి మనం నక్సలైట్ల సానుభూతిపరులు కానవసరం లేదు. సాయుధ పోరాట రాజకీయాలను సమర్థించే వాళ్లము కానవసరం లేదు. నక్సలైట్ల వల్ల ప్రాణభయం ఉన్నవాళ్లు చాలామంది ఉన్నమాట వాస్తవమే. అందులో ధనవంతులే కాక పేదలు కూడ ఉన్నమాట వాస్తవమే. వీళ్ల ప్రాణాలకు ప్రభుత్వం భద్రత కల్పించాలనడం నిరాక్షేపణీయమైన సూచన. కానీ ఇవి మాత్రమే వాస్తవాలు కావు. నక్సలైట్ల వల్ల, వాళ్లు నిర్మించే ఉద్యమాల వల్ల, పేద ప్రజలు చాలా ప్రయోజనం పొందారన్నది కూడ తెలంగాణలో అందరూ ఎరిగిన వాస్తవం. కూలిరేట్లు పెరిగాయి. పెత్తందార్లూ, భూస్వాములూ ఆక్రమించుకున్న భూములు పేదలకు తిరిగి వచ్చాయి. అటవీ ప్రాంతాలలో ఆదివాసీలకు అటవీ శాఖ సిబ్బంది వేధింపుల నుండి రక్షణ లభించింది. ఇంకా ఎన్నో ప్రయోజనాలు ప్రజలు పొందారు. ఈ మాటలు అనడం నక్సలైట్ల రాజకీయాలను, హింసాత్మక చర్యలను సమర్థించడం కాదు, వాస్తవాన్ని ఒప్పుకోవడం. ఇది వాస్తవమయినప్పుడు నక్సలైట్లను 'జాతీయ విపత్తు' అనీ, ప్రజాస్వామ్యానికీ రాజ్యాంగానికీ పేద ప్రజలకూ శత్రువులనీ అనడం సబబేనా? అది అదుపు తప్పిన ద్వేషం అనడంలో తప్పేమయినా ఉంటుందా? వ్యక్తిగతంగా ప్రతాప రెడ్డి గారికీ వారి కమిటీ సభ్యులకూ ఏ అభిప్రాయం ఉన్నా, ప్రజాజీవితానికి సంబంధించిన ఒక ముఖ్యమైన విషయంపైన నివేదిక తయారు చేయమని వారిని రాష్ట్ర హైకోర్టు కోరినప్పుడు కొంచెం నిష్పాక్షికంగా విషయాన్ని పరిశీలించ వలసిన అవసరం లేదా? మొదట హైకోర్టు నియమించిన కమిటీ సభ్యులలో **8** మంది కొద్ది కాలంలోనే కమిటీ నుండి

నక్సలైట్ల వల్ల ప్రాణభయం ఉన్నవాళ్లు చాలామంది ఉన్నమాట వాస్తవమే. అందులో ధనవంతులేకాక పేదలు కూడ ఉన్న మాట వాస్తవమే. వీళ్ల ప్రాణాలకు ప్రభుత్వం భద్రత కల్పించాలనడం నిరాక్షేపణీయమైన సూచన. కానీ ఇవి మాత్రమే వాస్తవాలు కావు. నక్సలైట్ల వల్ల, వాళ్లు నిర్మించే ఉద్యమాల వల్ల పేద ప్రజలు చాలా ప్రయోజనం పొందారన్నది కూడ తెలంగాణలో అందరూ ఎరిగిన వాస్తవం. కూలిరేట్లు పెరిగాయి. పెత్తందార్లూ, భూస్వాములు ఆక్రమించుకున్న భూములు పేదలకు తిరిగి వచ్చాయి. అటవీ ప్రాంతాలలో ఆదివాసీలకు అటవీశాఖ సిబ్బంది వేధింపుల నుండి రక్షణ లభించింది. ఇంకా ఎన్నో ప్రయోజనాలు ప్రజలు పొందారు. ఈ మాటలు అనడం నక్సలైట్ల రాజకీయాలను, హింసాత్మక చర్యలను సమర్థించడం కాదు, వాస్తవాన్ని ఒప్పుకోవడం.

తప్పు కోవడానికి ఈ గుడ్డి ద్వేషంతో ఏకీభవించలేకపోవడమే కారణమా? వారు తప్పుకున్నారని ప్రతాప రెడ్డి గారు హైకోర్టుకు చెప్పగానే వారికి బదులు వేరే పేర్లను హైకోర్టు ఆమోదించింది. ఆ పని చేసే ముందు హైకోర్టు ఆ 8 మంది నుండి తాము తప్పుకోవడానికి గల అసలు కారణాలేమిటో అడిగి తెలుసుకొని ఉంటే బాగుండేదేమో.

ప్రతాపరెడ్డి కమిటీ సమర్పించిన సుదీర్ఘమైన నివేదికలో ఎక్కడా ఎన్‌కౌంటర్ల పైన న్యాయ స్థానాలలో విచారణ జరిపించాలన్న వాక్యం లేదు. అది జరగకుండ ఏది నిజమైన ఎన్‌కౌంటర్, ఏది బూటకం అని ఏ విధంగా నిర్ణయం కావాలి? ఎన్‌కౌంటర్ మృతుల విషయంలో నష్టపరిహారం సూచించడానికి ఇంతగా తటపటాయించవలసిన అవసరం ఏముందంటే, 'నష్టపరిహారం ఇవ్వడం తీవ్రవాదాన్ని ప్రోత్సహించడం అవుతుంది' అని వివిధ జిల్లాల అధికార్లు తమతో చెప్పారని ప్రతాప రెడ్డి గారు అంటారు.

ఈ న్యాయవాదుల కమిటీ దృక్పథంలో న్యాయం అనేది ఏ మాత్రం ఉందో అర్థం చేసుకోవడానికి వారిచ్చిన మరొక సూచనను ఉదాహరణగా తీసుకోవచ్చు. తెలంగాణా జిల్లాలలో నక్సలైట్ల చేతిలోనూ పోలీసుల చేతిలోనూ చాలా ప్రాణాలు పోతున్నాయి. ఈ హత్యలను ఏ విధంగా అర్థం చేసుకోవాలన్న చర్చను పక్కన పెట్టి, చనిపోయిన వాళ్లు ఎవరయినా ఎటువంటి వాళ్లయినా వాళ్ల కుటుంబాలు చేసిన పాపం ఏమీ లేదు కాబట్టి హత్య వల్ల వారి కుటుంబం నిరాశ్రయులయి వుంటే , జీవనాధారం కోల్పోయి ఉంటే, వారికి ప్రభుత్వం పునరావాసం కల్పించాలనే ఆలోచనతో విభేదించే వాళ్లెవరూ ఉండరు. కానీ ఇప్పటి దాకా ప్రభుత్వం ఈ విషయంలో ఏకపక్ష వైఖరిని అవలంబిస్తూ ఉంది. నక్సలైట్ల చేతిలో ఎవరు చనిపోయినా, వారు పేదలయినా, ధనవంతులయినా, లక్షాధికారులయినా, వారి చావువల్ల వారి కుటుంబం ఆర్థికంగా దెబ్బతిన్నా తినక పోయినా ప్రభుత్వం నష్టపరిహారం ఇస్తుంది. పోలీసుల చేతిలో చని పోయిన వారికి మాత్రం ఏమీ ఇవ్వదు. రహస్య కార్యకర్తలుగా ఉంటూ కుటుంబాలకు దూరమయిన వాళ్లు చనిపోతే ఆ కుటుంబాలకు ఆర్థికంగా వచ్చే విపత్తు ఏమీ వుండకపోవచ్చు. అయితే అటువంటి వాళ్ల విషయంలో కూడ వాళ్లు ఎక్కడున్నా బ్రతికి ఉం టే వాళ్ల భార్య పిల్లలను వాళ్ల తల్లిదండ్రులు చూసుకుంటారు కానీ చనిపోతే వారి పోషణ సమస్య అవుతుంది. అదట్లాగుంచి, ఎన్‌కౌంటర్లలో ఎక్కువగా చనిపోయేది కుటుంబాలకు దూరంగా ఉండే రహస్య కార్యకర్తలు కారు. తమ కుటుంబాలతోనే వుంటూ అంతో ఇంతో పని చేసి ఆర్థికంగా తోడ్పడుతూ ఉండే మిలిటెంట్లు. వీరి మరణం కుటుంబాలకు మానసికంగానే కాక ఆర్థికంగా కూడా దెబ్బే.నక్సలైట్ల చేతిలో లక్షాధికారులు చనిపోయినా కుటుంబాలకు నష్టపరిహారం ఇచ్చే ప్రభుత్వం ఎన్‌కౌంటర్లలో చనిపోయే పేద మిలిటెంట్ల కుంటుంబాలకు మాత్రం ఏరకమైన పునరావాసం కల్పించడం లేదు.

నక్సలైట్ రాజకీయాలతో పూర్తిగా విభేదించే వారు సైతం ఏ మాత్రం నిష్పాక్షిక దృష్టి ఉన్నా ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించకుండ ఉండలేరు. ప్రతాప రెడ్డి గారికి మాత్రం అది సాధ్యం అయింది. ఒక వైపు ఆయన నక్సలైట్ బాధితులకిచ్చే నష్టపరిహారాన్ని పెంచాలని సూచిస్తూ మరొక వైపు ఎన్‌కౌంటర్ మృతుల కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలా వద్దా అనే ప్రశ్నకు తమ కమిటీ ఇచ్చే జవాబు ఏమీ లేదనీ అది హైకోర్టు వారి దయ అనీ అంటాడు!

నక్సలైట్ బాధితులకు నష్ట పరిహారం ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వం 1991లో మొదలు పెట్టింది. హతుల కుటుంబాలకు 25 వేల రూపాయలు, శాశ్వతంగా వికలాంగులయిన వారికి 10 వేల రూపాయలు, క్షతగాత్రులయిన వారికి 5 వేల రూపాయలు ఇచ్చేవారు. ఇళ్లు ధ్వంసం అయితే 20 వేలు ఇవ్వాలని 1992లో ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మొత్తాలను క్రమంగా పెంచుకుంటూ వచ్చారు. జాతీయ మానవ హక్కుల కమిషన్ 1994లో రాష్ట్రాన్ని పర్యటించినపుడు నక్సలైట్ల దాడిలో చనిపోయిన వారి కుటుంబాలకు ఇచ్చే నష్టపరిహారాన్ని 50 వేలకు పెంచాలని సూచించింది. ప్రభుత్వం మానవ హక్కుల కమిషన్ చేసిన ఈ ఒక్క సూచనను మాత్రం ఆమోదించింది. దానిని 1996లో మళ్లీ సవరిస్తూ మృతుల కుటుం బాలకు 1 లక్ష రూపాయలు ఇవ్వాలనీ, శాశ్వతంగా వికలాంగులయిన వారికి 40 వేల రూపాయలు ఇవ్వాలనీ, తీవ్రంగా గాయపడిన వారికి 20 వేలు ఇవ్వాలనీ ప్రభుత్వం నిర్ణయించింది. మృతులు సర్పంచ్‌లు లేక ఎం.పి.టి.సిలయితే నష్టపరిహారం ఒకటిన్నర లక్షకు, మండల అధ్యక్షులు, జడ్‌పిటిసిలు అయితే రెండు లక్షలకు పెరుగుతుంది (జి.వొ.ఎం.ఎస్ నెం. 70, 26-2-1996). ఇప్పుడు ఈ న్యాయ వాదుల కమిటీ ఏం సూచిస్తుందంటే మృతుల కుటుంబాలకు 2 లక్షల 50 వేలు ఇవ్వాలి. శాశ్వతంగా వికలాంగులయితే 2 లక్షలు ఇవ్వాలి. తీవ్రంగా గాయపడితే 1లక్ష ఇవ్వాలి. ఆస్తిని నక్సలైట్లు ధ్వంసం చేస్తే దాని మార్కెట్ విలువ కట్టి ఇవ్వాలి.

ఈ విషయంలో ఇంత ఉదారంగా ఉన్న ప్రతాప రెడ్డి గారు, పోలీసుల చేతిలో చనిపోయే ఎన్‌కౌంటర్ మృతుల కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలా లేదా అనే ప్రశ్న దగ్గరి కొచ్చే సరికి అది బూటకపు ఎన్‌కౌంటర్ అని రుజువయితే మాత్రం నక్సలైట్ బాధితులకు ఇచ్చినట్టే నష్టపరిహారం ఇవ్వాలి గానీ లేకపోతే కూడ ఇవ్వాలా లేదా అనేది హైకోర్టు వారు నిర్ణయించాలని చెప్పారు. ఏదయినా బూటకపు ఎన్‌కౌంటరా కాదా అని ఏవిధంగా తేలాలి? ఎవరు తేల్చాలి? ఈ విషయంలో మాత్రం ప్రతాప రెడ్డి గారు చేసే సూచన ఏదీ లేదు.వారు సమర్పించిన సుదీర్ఘమైన నివేదికలో ఎక్కడా ఎన్‌కౌంటర్ల పైన న్యాయ స్థానాలలో విచారణ జరిపించాలన్న వాక్యం లేదు. అది జరగకుండ ఏది నిజమైన ఎన్‌కౌంటర్, ఏది బూటకం అని ఏ విధంగా నిర్ణయం కావాలి? ఎన్‌కౌంటర్ మృతుల విషయంలో నష్టపరిహారం సూచించడానికి ఇంతగా తటపటాయించవలసిన అవసరం ఏముందంటే, 'నష్టపరిహారం ఇవ్వడం తీవ్రవాదాన్ని ప్రోత్సహించడం అవుతుంది' అని వివిధ జిల్లాల అధికార్లు తమతో చెప్పారని ప్రతాప రెడ్డి గారు అంటారు.

ఇక్కడ సిపిఐ (ఎం.ఎల్) పార్టీల పట్ల, ఆ పార్టీలు నిర్వహిస్తున్న పోరాటాల పట్ల ఈ కమిటీకి ఉన్న వైఖరిని ప్రస్తావించక తప్పదు.నక్సలైట్ల ఆవిర్భావాన్ని గురించి, ప్రభావాన్ని గురించి ఈ నివేదిక రెండవ

అధ్యాయంలో న్యాయవాదుల కమిటీ తన అభిప్రాయాలను వివరించింది. నక్సలిజాన్ని అందరూ అభిమానించాలనీ, అనుసరించాలనీ పౌరహక్కుల సంఘం చెప్పదు కానీ దాని పట్ల ఒక కనీస ప్రజాతంత్ర దృక్పథం ఉండడం అవసరం. అది లేని వాళ్లు - న్యాయవాదులయినా వేరొకరయినా - హైకోర్టుకు తగిన సూచనలు ఇవ్వలేరు. ఈ న్యాయవాదుల కమిటీ అభిప్రాయాన్ని రెండు వాక్యాలలో వివరించవచ్చును. భూసంస్కరణల అమలులోని వైఫల్యాల ఫలితంగా పేదలకూ ధనికులకూ మధ్య తేడాలు ఉండిపోయాయని ఒప్పుకుంటూనే, అభివృద్ధి చెందిన ఆంధ్ర ప్రాంత ప్రజలు తెలివయిన వాళ్లు కావడం వల్ల 'వాస్తవాలను గుర్తించి రాజీపడ్డారు' అనీ (దీని భావాన్ని మేము వివరించనవసరం లేదు!) చదువులేని అమాయకులయిన తెలంగాణ ప్రాంత పేదలను మభ్యపెట్టి భ్రమలు చూపించి మోసం చేయడం నక్సలైట్లకు సాధ్యమయిందనీ, ఈ నక్సలైట్లకు చదువు కానీ తాత్విక అవగాహన గానీ లేవనీ వాళ్లలో అధిక భాగం 'లంపెన్' స్వభావం గల వాళ్లనీ ఈ నివేదిక అంటుంది. ఇందులో ద్వేషమే తప్ప అవగాహన లేదు. ఈ రకమైన వైఖరి ఉన్న వాళ్లు ఇచ్చే సూచనలు ప్రజాస్వామికంగా ఎట్లా ఉండగలవు?

పేదరికం, అసమానతలు ఉన్నాయనీ వాటిని పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా సఫలం కాలేదనీ ఒప్పుకోక తప్పదు కాబట్టి ఈ న్యాయవాదులు ఒప్పుకుంటారు. కాని ఈ సమస్యలకు ఒక పరిష్కారాన్ని చూపించే రాజకీయ ఉద్యమంగా నక్సలైట్ ఉద్యమాన్ని చూడడానికి ఒప్పుకోరు. ఒప్పుకుంటూ కూడ వారు చూపించే పరిష్కారంతో విభేదించవచ్చు, దానిని విమర్శించవచ్చు, మొత్తంగాచే తిరస్కరించినా తిరస్కరించవచ్చు. కానీ ఆ ఉద్యమానికి ఉండే రాజకీయ స్వభావాన్ని చూడడానికి నిరాకరిస్తే దానికి మద్దతునిచ్చే ప్రజలు 'తప్పు దారి పట్టిన వారి' గాను 'అమాయకత్వం వల్ల మోసపోయిన వారి' గాను కనిపిస్తారే తప్ప తమకు నచ్చిన రాజకీయాలను ఎంచుకున్న స్వతంత్ర పౌరులుగా కనిపించరు. ఆ ఉద్యమం వట్టి హింసోన్మాదంగా కనిపిస్తుంది తప్ప మంచో చెడో ప్రజల సమస్యలకు సాయుధ పోరాట మార్గాన్నీ రాజ్యాధికార లక్ష్యాన్నీ పరిష్కారంగా ఎంచుకున్న ఒక నిర్దిష్ట రాజకీయ ఉద్యమంగా కనిపించదు. ఆ విధంగా చూడడమే వారి రాజకీయాలనూ వారు చేపట్టే హింసాత్మక చర్యలనూ సమర్థించడం అనే పోలీసు వ్యాఖ్యానానికి ఈ వైఖరి దారితీస్తుంది. అటువంటి వైఖరితో చేపట్టే పరిశీలన ప్రభుత్వానికి ఇంకెంత నిర్బంధం పెంచమన్న సూచన తప్ప వేరే ఏ సూచన ఇవ్వగలదు?

ప్రతాపరెడ్డి గారు చేసిన సూచనలు విషసర్పాలనో, క్రూర జంతువులనో ఏరి వేయడానికి ఇస్తున్న సూచనలలాగ వున్నాయే తప్ప ఒక రాజకీయ ఉద్యమం సాయుధ రూపం తీసుకోవడంవల్ల ఉత్పన్నమైన సమస్యలకు న్యాయసమ్మతమైన పరిష్కారాలను వెతికే సూచనలలాగ లేవు. నక్సలైట్లు ఒక 'పీడ', ఒక 'ఉపద్రవం', ఒక 'విపత్తు'. రాజకీయ పార్టీలు నక్సలిజాన్ని 'జాతీయ విపత్తు'గా గుర్తించాలి; రాజీపడడం, మద్దతు తీసుకోవడం, మద్దతు కోరడం మానుకోవాలి - ఇవీ ప్రతాప రెడ్డి గారి సూచనలు. నిజానికి పోలీసులూ, ప్రతాపరెడ్డి గారూ ఏమనుకున్నా రాజకీయ పార్టీలు నక్సలైట్లను రాజకీయ కార్యకర్తలుగా గుర్తించక తప్పదు, వారితో (తమ అవసరాల కోసమైనా, ప్రజల అవసరాలకోసమైనా) రాజకీయంగా వ్యవహరించక తప్పదు. అదే జరుగుతూ వుంది. దీనిని 'లొంగుబాటు'గా భావించే అప్రజాస్వామిక దృక్పథం ఈ న్యాయవాదులకే సాధ్యం అయింది.

ఇప్పటికే ఈ ఉద్యమానికుండే సామాజిక, ఆర్థిక పునాదినీ రాజకీయ స్వభావాన్నీ గుర్తించకుండ కేవలం పోలీసు చర్యలతో ఎదుర్కోవాలనుకోవడం వల్ల ప్రజలకూ, ప్రజాస్వామ్య విలువలకూ చాలా నష్టం జరిగిందని పౌరహక్కుల సంఘాలు విమర్శిస్తుంటే, ఆ పోలీసు చర్యలను మరింత పటిష్టం చేయడమే ఈ నివేదిక చేసే ప్రధాన సూచనల సారాంశం. నక్సలైట్లవల్ల ప్రాణభయం లేకుండ ఉండేందుకు తగిన పోలీసు రక్షణ కల్పించాలనడం వేరు. పోలీసు చర్యలనే ప్రభుత్వ విధానంగా చేసిన పరిపాలనా నీతిని ఆమోదించి దానికి మరింత బలం కల్పించే సూచనలు చేయడమే తమ కర్తవ్యం అనుకోవడం వేరు.

తెలంగాణ జిల్లాలలో ప్రతీ పోలీస్ స్టేషన్‌లోనూ **100** నుండి **150** మంది సుశిక్షితులయిన పోలీసులను నియమించాలనీ వారికి అత్యాధునిక ఆయుధాలు ఇవ్వాలనీ (ఇప్పుడు లేనట్టు!) సూచించారు. ఇప్పటికే తెలంగాణా జిల్లాలలోని అనేక ప్రాంతాలలో (ముఖ్యంగా అడవి ప్రాంత మండలాలలో) ఎ.కె.**47**లు పట్టుకొని పోలీస్‌స్టేషన్ దగ్గిరే కాక మండలాఫీసుల దగ్గర, బ్యాంకుల దగ్గర, ఐటిడిఏ తదితర ప్రభుత్వ ఆఫీసుల దగ్గర విహరించే మఫ్టీ పోలీసులు ప్రజలకు దడ పుట్టిస్తున్నారు. ఈ కార్యాలయాలలో తమ హక్కుల కోసం అడగాలన్నా అన్యాయాన్ని ప్రశ్నించాలన్నా ప్రజలు భయపడుతున్నారు. ఇప్పుడు పోలీసులనూ, తుపాకులనూ పెంచితే పరిస్థితి దుర్భరంగా తయారవుతుంది. అక్కడితో ఆగిపోకుండ, 'అవసరమైతే మందీ మార్బలాన్ని ఉపయోగి[illegible]' నక్సలైట్ల హింసను ఎదుర్కొని ఆత్మరక్షణ చేసుకోవడానికి గ్రామస్తులకు అవకాశం ఇవ్వాలని ఈ నివేదిక సూచించింది. అంటే ప్రైవేట్ సాయుధ ముఠాలను అధికారికంగానే తయారు చేయమని అర్థం. నక్సలైట్లవల్ల ప్రాణాపాయం ఉన్నవారు రక్షణకోసం ప్రభుత్వం దగ్గరికి పోగలరు. పోలీస్ స్టేషన్‌లలో ఆశ్రయం పొందగలరు కానీ ప్రభుత్వమే అనుమతించే ఈ సాయుధ 'గ్రామరక్షకుల' నుండి రక్షణ కావలసిన ప్రజలు ఎవరిదగ్గరకు పోవాలి? ఎక్కడ రక్షణ పొందాలి? దీనివల్ల ప్రమాదం నక్సలైట్లకు కాదు. వాళ్ల మద్దతుదార్లయిన కూలినాలి జనానికి. కాశ్మీర్‌లో, అస్సాంలో ఈ 'ప్రయోగం' కొంతకాలంగా నడుస్తూ వుంది. దాని ఫలితాన్ని ప్రతాపరెడ్డి గారు ఒకసారి చూస్తే తాముచేసిన సూచన ఎటువంటి అరాచకానికి దారితీస్తుందో అర్థం అవుతుంది (బహుశా చూసే చేసారేమో!)

నక్సలైట్ ఉద్యమానికి పోలీసులే జవాబు అయినట్టు పోలీసు శాఖ అంతా తానయి పని చేయడం మానేసి రెవెన్యూ శాఖ, గిరిజన సంక్షేమశాఖ, విద్యావైద్య శాఖలు, సాంఘిక సంక్షేమ శాఖ, నీటిపారుదల పౌరసరఫరా శాఖలు, గ్రామపంచాయితీలు తమ విధులను నిబద్ధతతో నిర్వహిస్తే పోలీసు శాఖకు ఇంత ప్రాముఖ్యం ఇవ్వవలసిన అవసరం వుండేది కాదని పౌరహక్కుల సంఘాలు చాలాకాలంగా అంటున్నాయి. ఈ న్యాయవాదుల కమిటీ అభిప్రాయం అందుకు భిన్నంగా వుంది. రెవెన్యూ, గిరిజన సంక్షేమం, అటవీ, విద్యా తదితర శాఖలన్నీ 'తీవ్రవాదులను ఎదుర్కునే కర్తవ్యంలో పోలీసులతో సహకరించేటట్టు,

➤ 22

• పరిష్కరించాలని ఆందోళన చేస్తున్న కరువు వ్యతిరేక పోరాట కమిటీ బాధ్యులను కూడ బెదిరించారు. మీ గ్రీన్‌టైగర్స్‌కు 'క్రాంతిసేన' యోధులు మిత్రులని ఈ క్రమంలో ప్రజలకు తెలిసింది. మే *10* నాడు వరంగల్‌లో ఆంధ్రభూమి విలేకరికిచ్చిన ఇంటర్వ్యూలో ఈ సంగతి గ్రీన్‌టైగర్స్ నాయకుడు సుభాష్ చంద్రబోస్ చెప్పారు. ఆ 'క్రాంతిసేన' యోధులు మే *30*న తేదీన వరంగల్ జిల్లాలో పసరగొండ ఐలయ్యనూ, జూన్ *1*వ తేదీన కరీంనగర్ జిల్లాలో పిల్లి శేఖర్‌నూ కాల్చి చంపారు. ఇంకా చాలామందిని చంపుతామని వీరు జూన్ *8*న వరంగల్‌లో పత్రికాప్రకటన ఇచ్చారు. 'ఎన్‌కౌంటర్ల'ను ఖండించే ప్రజాప్రతినిధుల మీద చర్య తీసుకుంటామని జూన్ *2*న మళ్లీ వరంగల్‌లో పత్రికాముఖంగా ప్రకటించారు. అదేరోజు వారి సహోదరులయిన బ్లాక్‌టైగర్స్ నాయకుడు వంశీ అనే ఆయన మీరుండే హైదరాబాద్‌లోనే ఒక పత్రికాప్రకటన చేస్తూ పౌరహక్కుల సంఘాల వాళ్లతో సహా చాలా మందిని చంపబోతామని తెలియజేసాడు.

అంటే వీళ్లంతా ఇక్కడే ఎక్కడో వున్నారు. గద్దర్‌పైన కాల్పులు జరిపిన తరువాత మస్కట్‌కో, దుబాయ్‌కో పారిపోలేదు. బేఫికర్‌గా ఇక్కడిక్కడే వుంటూ ప్రకటనలిస్తున్నారు, పోస్టర్లు వేస్తున్నారు, భౌతిక దాడులు చేస్తున్నారు, హత్యలు చేస్తున్నారు. అయినా మీకు వీళ్ల గురించి ఏమీ తెలియడం లేదంటే హైకోర్టు సంగతేమోగానీ మేమయితే నమ్మలేకుండా వున్నాము. మీ పోలీసులు మరీ అంత అసమర్థులేం కాదు. పని చేయదలచుకోకపోతే వేరే సంగతి కానీ చేయదలచుకుంటే సమర్థులే. ఆ సంగతి మీకు మాత్రం తెలీదా?

కాబట్టి ముఖ్యమంత్రిగారూ ఇంక బుకాయించి ప్రయోజనం లేదు. 'ది క్యాట్ ఈజ్ అవుట్ ఆఫ్ ది బ్యాగ్' అని ఇంగ్లీషులో అంటారు. ఈ రంగురంగుల పులులూ, ఈ క్రాంతిసేన యోధులూ మీ ప్రభుత్వం సృష్టే. మీరూ, మీ హోం మంత్రి మాధవరెడ్డిగారూ, మీ పోలీసు శాఖ అధికారులు దొరగారూ, అరవిందరావు గారూ సృష్టించిన హంతక ముఠాలే. మీ పెరట్లో రక్షణ పొందుతూ హత్యలు చేస్తున్న కిరాయి గ్యాంగులే.

మేము ప్రజల హక్కులను కాపాడడం కోసం కృషి చేస్తున్న సంస్థగా సూటిగా, క్లుప్తంగా మిమ్మల్ని ఒక్కటే అడుగుతున్నాం. ఈ కిరాయి హంతక ముఠాలను రద్దు చేయండి. అవి మఫ్టీ పోలీసు ముఠాలో, కిరాయి నేరస్తుల ముఠాలో మాకు తెలీదు. ఏదయినా ఇదొక అనాగరిక సృష్టి. అప్రజాస్వామిక సృష్టి. అడుగుతున్నామని కోపగించుకోకుండ దయచేసి వాటిని రద్దు చేయండి. ఇది అంతో యింతో నాగరికత వున్న దేశం. ఆ నాగరికత ఊరికే రాలేదు. ప్రజలు, ఉద్యమకారులు, మేధావులు ఎంతో కృషి చేసి ఎన్నో త్యాగాలు చేసి ఈ మాత్రం నాగరికతను సాధించారు. నిలబెట్టారు. మీ తాత్కాలిక ప్రయోజనాల కోసం దానిని నాశనం చేయొద్దు. నాగరికతను గౌరవించడం తెలియని పోలీస్ అధికార్ల సలహాలు విని దానిని ధ్వంసం చేయొద్దు.

మీ కష్టాలంటారా? మాకు తెలుసని ముందే చెప్పాము కదా. నిజమే, కోర్టులు ఈ మధ్య ఉచ్చనీచాలు తెలియకుండ ఆర్డర్లు జారీ చేస్తున్నాయి. ఎన్‌కౌంటర్లన్నీ పోలీసు హత్యలే అని పౌరహక్కుల వాళ్లు, ప్రజా ఉద్యమకారులూ అంటుంటే అదేదో నినాదం లెమ్మని మీరనుకుంటుంటే అది నినాదం కాదనీ అదే చట్టమనీ *1995*లో రాష్ట్ర హైకోర్టు అనింది. మధుసూదన రాజు ఎన్‌కౌంటర్‌పైన సిబిఐ

## న్యాయవాదుల కమిటీ రిపోర్టు...

< 19

సహాయం చేసేటట్టు చూడాలి' అంటారు. అంటే ఇప్పటికే అన్నీ తానే అయిపోయిన పోలీసు శాఖే సర్వాంతర్యామి కావాలి. గ్రామీణ ప్రజలను పేదరికం నుండి నిరక్షరాస్యత నుండి దోపిడీ పీడనల నుండి విముక్తి చేసే చర్యలు చేపట్టాలని పౌరహక్కుల సంఘాలూ, ప్రజాతంత్ర వాదులూ అంటుంటే 'గ్రామీణ ప్రజలను తీవ్రవాదుల పీడనుండి త్వరగా విముక్తి చేయడానికి అవసరమైన సకల సదుపాయాలూ సరికరాలూ పోలీసులకు ఎప్పటికప్పుడు సమకూర్చాలి' అని ఈ న్యాయవాదులు అంటున్నారు.

ఒక చివరి ఉదాహరణ ఇచ్చి ఈ సమీక్షను ముగిస్తాము. వీరప్పన్ ఒక స్మగ్లర్. విలువైన చందనాన్నీ, ఏనుగు దంతాలనూ స్మగుల్ చేసే తన ముఠా కార్యకలాపాలలో భాగంగా దాదాపు వందమందిని హత్యచేసాడని అంటారు. అటువంటివాడు అటవీశాఖ సిబ్బందిని కిడ్నాప్ చేసి వారి విడుదలకు షరతులు పెడితే రెండు రాష్ట్ర ప్రభుత్వాలు మొండిగా వీలులేదని కొట్టిపారేయకుండ చర్చలకు సిద్ధపడుతున్నాయి. ప్రజాస్వామ్యంలో మనుషుల ప్రాణాలకు సంబంధించిన విషయంలో ప్రభుత్వాలు పట్టువిడుపు పాటించక తప్పదు. 'నేరస్తులకు ఎట్టి పరిస్థితిలోనూ లొంగము' అనే మూర్ఖత్వం సాధ్యం కాదు. కానీ ఈ న్యాయవాదుల కమిటీ అభిప్రాయంలో నక్సలైట్లు ఖైదీల విడుదల కోసం కిడ్నాప్‌లకు పాల్పడినప్పుడు బందీల ప్రాణాలను కాపాడడం కోసం ప్రభుత్వాలు దిగిరావడం 'లొంగుబాటు' వైఖరి. అటువంటి 'బల హీనత' ప్రదర్శించినందుకు ఈ న్యాయవాదులు రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు. ఎట్టి పరిస్థితిలోనూ లొంగ కూడదని సూచించారు. చేవలేని రాజకీయనాయకులు ప్రదర్శించిన ఈ రకమైన అవకాశవాద రాజీ వైఖరుల వల్లనే నక్సలిజం పెరిగిపోతున్నదని అన్నారు.

ఇప్పటికే కరడుగట్టి వున్న ప్రభుత్వ నిర్బంధ విధానాలను మరింత మూర్ఖంగా మార్చడానికి తప్ప ఈ సూచనలు ఇంకెందుకూ పనికి రావు. హైకోర్టు వీటిని బుట్టదాఖలు చేస్తుందని ఆశిద్దాం. ●